జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
సోమవారం | 11 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 4

## నా పుట్టినరోజుకు బొకేలు, శాలువాలు వద్దు... ఎమ్మెల్యే రాగమయి



- బుక్స్,ప్లేట్లు విద్యార్థులకు అందజేయండి.

**సత్తుపల్లి ఆగస్టు10 (ప్రజాజ్యోతి ):** సాధారణంగా ఒక మనిషి ఎక్కువ పబ్లిసిటీ అవ్వాలని కోరుకుంటారు. పండగలకు, పబ్బాలకు లేదా పుట్టినరోజు వేడుకలకు హంగు ఆర్భాటం చేసుకొని,పబ్లిక్ లో తమ ఇమేజ్ ని పెంచుకోవాలని, పబ్లిక్ అందరికీ నేను తెలియాలని ఎంతగానో, వివిధ రకాలుగా ఫ్లెక్సీలతో,

మిగతా 2 లో...



## ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి

**630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ**

- సంవత్సర కాలంలో జవహర్ ఎత్తిపోతల పథకం పూర్తి చేయాలి
- సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసి గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలిస్తాం
- బనకచెర్ల ప్రాజెక్టు అన్ని దశలలో అడ్డుకుంటాం
- 630 కోట్ల రూపాయలతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకానికి మంత్రులతో కలిసి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సిఎం

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లాలోని ప్రతి ఎకరానికి కృష్ణ, గోదావరి జలాలను వినియో గించుకుంటూ సాగునీరు అందించేం దుకు కృషి చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఆదివారం రాష్ట్ర డిప్యూటీ సీఎం,ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర,ఎర్రుపాలెం మండలాలకు సాగునీరు అందించేందుకు 630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు వాకాటి శ్రీహరి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి,పొంగులేటి శ్రీనివాస రెడ్డి,ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్ట రాగమయి లతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ నాగార్జునసాగర్ 3వ జోన్ లో ఉన్న ఆయకట్టుకు రెండవ జోన్ నుంచి సాగు నీరు అందించాలని ఈ ప్రాంత ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పాలకులకు

మిగతా 2 లో...



## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

**డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు**

- విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి
- మధిర ఇండోర్ స్టేడియంను సందర్శించి క్రీడాకారులతో ముచ్చటించిన డిప్యూటీ సీఎం, మంత్రులు

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి:** స్థానిక ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి కల్పిస్తున్న సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకొని, ఉన్నతంగా ఎదగాలని రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం మధిర నియోజక వర్గం పర్యటనలో భాగంగా రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మంత్రులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి మధిర ఇండోర్ స్టేడియం సందర్శించారు. స్టేడియం లో క్రీడాకారులతో ముచ్చటించారు. రోజు క్రీడ సాధనకు వస్తున్నారా

మిగతా 2 లో...

## సత్తుపల్లి లో అర్ధరాత్రి సింగరేణి క్వార్టర్స్ దొంగల బీభత్సం.



- భారీ గా సొత్తు చోరీకి గురి అయినట్లు అనుమానం వ్యక్తం.
- వరుస దొంగతనాలతో ఆందోళన చెందుతున్న సింగరేణి ఉద్యోగులు.
- చోరీ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సత్తుపల్లి పట్టణ సీఐ టి శ్రీహరి.

2 లో...

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి త్రుటిలో తప్పిన ప్రమాదం

**తిరుమలాయపాలెం, ఆగస్టు 10, ప్రజాజ్యోతి :** తిరుమలాయపాలెం మండలం రావి చెట్టు తండాలో విద్యుత్ శాఖ అధికారుల స్వయంకృత అపరాధంతో గిరిజనులకు తృటిలో ప్రమాదం తప్పింది. తండలో తీగలు లాగేందుకు నూతనంగా పాతిన విద్యుత్ స్తంభం ఆకస్మికంగా కుప్పకూలి నేల మీద పడింది. కనీస ప్రమాణాలు పాటించకుండా స్తంభాన్ని పాతడం వల్ల కుప్పకూలిన స్తంభం, అదే విద్యుత్ తీగలు



మిగతా 2 లో...

## సత్తుపల్లి లో అర్ధరాత్రి సింగరేణి క్వార్టర్స్ దొంగల బీభత్సం.



**సత్తుపల్లి , ఆగస్టు10 (ప్రజాజ్యోతి):** సత్తుపల్లి లో జే వి ఆర్ ఓ సి సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం నిర్మించిన శ్రీ పి వి ఆర్ రావు సెంటినరీ కాలనీ క్వార్టర్స్ నందు ఆదివారం తెల్లవారి జామున 6 క్వార్టర్స్ లో దొంగలు బీభత్సం సృష్టించారు. సింగరేణి ఉద్యోగులు వరుసగా మూడు రోజులు సెలవు దినాలు కావడంతో కుటుంబ సమేతంగా క్వార్టర్స్ కు తాళాలు వేసి బంధువులు ఇళ్ళకు వెళ్లడంతో ఇదే అవకాశంగా భావించి దొంగలు ఆదివారం అర్ధరాత్రి ఒకటిన్నర రెండు గంటల సమయంలో ఆరు క్వార్టర్స్ అశోక్,అఖిల్ ,కె. సుధాకర్, శీలం రాజు,ఎండి.సాదిక్, నసీం ఖాన్ కు చెందిన క్వార్టర్స్ లో దొంగతనానికి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు.ప్రస్తుతం 2 క్వార్టర్స్ చోరీకి గురి అయిన వస్తువులు గుర్తించగా మిగిలిన ఉద్యోగులు అందుబాటులో లేక పోవడంతో వారికి సమాచారం అందించి ఖమ్మం జిల్లా ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చి ఖమ్మం ను క్లూస్ టీం, డాగ్స్ స్క్వాడ్ రప్పించి వేలిముద్రలు, స్వీకరించే పనిలో పోలీసులు ఉన్నారు. ప్రస్తుతానికి అశోక్, క్వార్టర్స్ లో రూ.30 వేల నగదు, 40-50. తులాల వెండి, 3. తులాల బంగారం ఓ మొబైల్ ఫోన్ చోరీకి గురి అయినట్లు, అఖిల్, క్వార్టర్స్ 3. తులాల బంగారం. రూ.8 వేలు నగదు. చోరీకిగురి అయినట్లు సమాచారం. సింగరేణి క్వార్టర్స్ నందు సీసీ కెమెరాలు రికార్డ్ నమోదైన రికార్డును పరిశీలించి ఉద్యోగుల ఫిర్యాదు మేరకు వివరాలు సేకరించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని సత్తుపల్లి పట్టణ సిఐ టి. శ్రీహరి తెలిపారు.

### వరుస దొంగతనాలతో సింగరేణి ఉద్యోగులు ఆందోళన.

ఈ ఏడాది మే నెలలో జేవిఆర్ ఓసి సింగరేణి సంస్థ నిర్మించిన శ్రీ పి వి ఆర్ సెంటినరీ కాలనీ నందు ఆరుగురు ఉద్యోగుల క్వార్టర్స్ నందు దొంగలు పడి భారీసొత్తు దొంగిలించగా, తాజాగా సింగరేణి క్వార్టర్స్ నందు ఆదివారం రాత్రి మరోసారి దొంగలు దొంగతనాలకి పాల్పడటంతో సింగరేణి ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి క్వార్టర్స్ చుట్టూ నిర్మించిన ప్రహరీ గోడ పై భాగంలో ఉన్న ఫెన్సింగ్ వైర్ కట్ చేసి గోడ దూకి క్వార్టర్స్ లో ప్రవేశించినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో కూడా క్వార్టర్స్ వెనక వైపు నుంచి ఇదే రీతిలో దొంగతనానికి పాల్పడినట్లు ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు.

## విద్యుత్ శాఖ నిర్లక్ష్యానికి తృటిలో తప్పిన ప్రమాదం

(మొదటి పేజీ తరువాయి...)

దానికి అమర్చి ఉంటే విద్యుత్ ఘాతంతో పెను ప్రమాదం సంభవించి ఉండేది. బోనాల పండుగ సందర్భంగా వీధిలో గిరిజనులు సంచరిస్తున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. విద్యుత్ స్తంభం కూలినప్పుడు ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో దానికి తోడు విద్యుత్ వైర్లు అమర్చకపోవడం వల్ల పెను ప్రమాదం తప్పింది విద్యుత్ శాఖ అధికారులు ఇకనైనా నాణ్యమైన ప్రమాణాలు పాటించి నాణ్యత ప్రమాణాలతో విద్యుత్ స్తంభాలను పాతాలని, ప్రమాదాల నుంచి ప్రజలను కాపాడాలని తండ ప్రజలు కోరుకుంటున్నారు.

## నా పుట్టినరోజుకు బొకేలు, శాలువాలు వద్దు... ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి...)

పేపర్లలో ఫోటోలు రావాలని కోరుకునే ఈ రోజులలో,ఒక సాధారణ వ్యక్తి కూడా కాదు, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు అయిన డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ తన పుట్టినరోజు ఆగస్టు 11న కావడంతో తానే స్వయంగా పేపర్ స్టేట్మెంట్ ఆదివారం అందజేశారు. నా పుట్టినరోజు హంగు ఆర్భాటాలు వద్దు,బొకేలు శాలువాలు అసలే వద్దు, నా కోసం పెట్టే ఖర్చు చిన్నారులకు,విద్యార్థులకు పెన్నులు,పుస్తకాలు,నోట్ బుక్స్,భోజనం చేయడానికి ప్లేట్స్,ఇంకా ఖర్చు పెట్టాలి అనుకున్నవారు హాస్టల్లో ఉన్నపిల్లలకు ఏదో ఒక రూపంలో సహాయ, సహకారాలు వారికి అందజేయండి, అని వారే స్వయంగా తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సాధారణంగా వచ్చి విషెస్ చెప్పండి,ఏమి పట్టుకు రావద్దు అని అన్నారు. ఒక వి ఐ పి వ్యక్తి ఈ విధంగా స్టేట్మెంట్ ఇవ్వటం మాటల కాదు, ఆమె మంచి తనానికి నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలియజేస్తున్నారు.

# ప్రతి ఎకరానికి సాగునీరు అందేలా కృషి





(మొదటి పేజీ తరువాయి...)

అనేక సార్లు విజ్ఞప్తి చేశారని అన్నారు.మధిర ప్రాంతంలో కట్టలేరు, వైరా,మున్నేరు నదులు ప్రవహిస్తున్నా నీరు మనకు అందలేదని అన్నారు. కట్టలేరు ప్రాజెక్టు ఆధునికరణ పూర్తి చేశామని అన్నారు. 2012 ప్రాంతంలో జవహర్ ఎత్తిపోతల పథకానికి మంజూరు ప్రతిపాదనలు సమర్పించామని, గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో ఈ ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురి చేశారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం దృష్టికి ఈ ప్రాజెక్టు తీసుకుని వచ్చి, సర్వే నిర్వహించి, నిధులు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.మధిర ప్రాంతంలో అధికంగా వ్యవసాయంపై ప్రజలు ఆధారపడి ఉన్నారని, నీటిని సద్వినియోగం చేసుకుంటేనే ఇక్కడ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.చిరకాలం గుర్తుండే అద్భుతమైన ప్రాజెక్టుకు ఆదివారం శంకుస్థాపన చేయడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.పాలేరు నుంచి సత్తుపల్లి వరకు నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారానే పంటలు పండుతున్నాయని అన్నారు. ప్రతి రోజూ 11 టీఎంసీల నీరు ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా పనులు చేస్తుందని, ఈ దోపిడి ఇలాగే కొనసాగితే 20 రోజులలో శ్రీశైలం ఖాళీ అవుతుందని,నాగార్జునసాగర్ చివరి ఆయకట్టు సాగు నీరు అందేలా పోరాటాలు కొనసాగించాలని అన్నారు.జలవనరుల శాఖ నుంచి కోర్టు వరకు అన్ని అవకాశాలను వినియోగించుకుంటూ రాయలసీమ ప్రాజెక్టులు, బనకచర్ల ప్రాజెక్టు అడ్డుకోవాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం ఆపాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 7 మండలాలను ఏపి కు కట్టబెట్టడం అన్యాయమని అన్నారు.బనకచర్ల ప్రాజెక్టుకు ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదని,తెలంగాణ సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి చేసిన తర్వాత,వరద జిల్లాలో మన హక్కు తేలిన తర్వాతే కింది రాష్ట్రాలు ప్రాజెక్టుల గురించి ఆలోచించాలని ఆయన అన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ గత పది సంవత్సరాల పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేదలను గత పాలకులు మోసం చేశారని, ప్రస్తుత ప్రజా ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేస్తున్నామని అన్నారు.వరి పండించిన రైతులకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్ 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందించిందని గుర్తు చేశారు.దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రైతులు పండించిన సన్న రకం ధాన్యాన్ని బియ్యం గా మార్చి పేద ప్రజలకు రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా పంపిణీ చేస్తున్నామని అన్నారు.వైద్య ,విద్యా, వ్యవసాయ రంగాలలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు.తక్కువ ఖర్చు 630 కోట్లతో 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేసే దిశగా జవహర్ ఎత్తిపోతల పథకం ప్రభుత్వం నిర్మిస్తుందని అన్నారు.పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు బలోపేతం చేయాలని ఆయన కోరారు.నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం ప్రాంతంతో తనకు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయని అన్నారు. మధిర ప్రాంతానికి గేమ్ చేంజర్ గా జవహర్ ఎత్తిపోతల పథకం ఉంటుందని అన్నారు.630 కోట్లతో చేపట్టిన జవహర్ ఎత్తిపోతల పథకం పనులను సంవత్సరం లోపు పూర్తి చేయాలని మంత్రి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.జవహర్ ఎత్తిపోతల పథకం ద్వారా 33 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని,వైరా నదిలో 120 రోజులలో 4 టీఎంసీలు ఎత్తిపోసెలా ఈ ప్రాజెక్టు రూపకల్పన చేశామని,ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 190 ఎకరాల భూ సేకరణ చేయాల్సి ఉంటుందని దీనికోసం ప్రత్యేకంగా 45 కోట్లు కేటాయించినట్లు మంత్రి తెలిపారు.మధిర మండలంలో 13 వేల ఎకరాల, ఎర్రుపాలెం మండలంలో 19 వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని అన్నారు.గత పాలకులు చేసిన అస్తవ్యస్త పాలన కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చితికి పోయిందని,అటువంటి సమయంలో ఆర్థిక శాఖ, విద్యుత్ మంత్రిగా బాధ్యతలు తీసుకున్న డిప్యూటీ సీఎం అద్భుతంగా పని చేస్తున్నారని, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ పేదల సంక్షేమాన్ని కొనసాగిస్తున్నారని,అదే సమయంలో పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు.సీతారామ ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉమ్మడి ఖమ్మం జిల్లాకు పుష్కలంగా గోదావరి నది జలాలు తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్మిస్తున్న బనకచర్ల ప్రాజెక్టుకు తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకంగా పనిచేస్తుందని, గోదావరి నది బోర్డు నుంచి సిడబ్ల్యుసి వరకు ప్రతి దశలో ఆ ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో గత పాలకులు చేసిన అవినీతి కారణంగానే ఆ ప్రాజెక్టు కూలిపోయిందని జస్టిస్ కమిషన్ రిపోర్ట్ అందించిందని అన్నారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ డి,సీతారామ,పాలమూరు,దేవాదుల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు.ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామన్నారు. భూభారతితో పేద రైతులకు న్యాయం చేశామన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నామన్నారు. రూ.1200 కోట్లతో ఆర్ అండ్ బి రోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు.వంగవీడుకు డబల్ రోడ్ వేస్తామన్నారు.మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, జోన్ 3 లో ఉన్న బ్రాంచీ కేనాల్ మీద మధిర,ఎర్రుపాలెంలో 33 వేల ఎకరాల ఆయకట్టు ఉన్నా నీరు సరిగ్గా అందక రైతులు అనేక ఇబ్బందులకు గురి అయ్యారని తెలిపారు. 630 కోట్ల 30 లక్షల రూపాయలను ఖర్చు చేసి జవహర్ ఎత్తిపోతల పథకం నిర్మించడం ద్వారా ఆంధ్ర తో సంబంధం లేకుండా జోన్ 3 ఆయకట్టు జోన్ 2 పరిధిలోకి తీసుకురావడం జరుగుతుందని అన్నారు.గోదావరి నీటిని పాలేరు తీసుకొని వచ్చి కృష్ణా నది పరివాహక ప్రాంతంలో ఉన్న 33 వేల ఎకరాల రెండు పంటలు పండుతూ సస్యశ్యామలంగా పండించడం కోసం ఈ స్కీం ఉపయోగపడుతుందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం,10 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం,ఉగాది నుండి రేషన్ కార్డు ద్వారా నాణ్యమైన సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డులు జారీ, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు.మొదటి విడత కింద 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేశామని, రాబోయే 3 సంవత్సరాల పాటు ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని,అర్హులైన ప్రతి పేదవాడికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు అందుతుందని అన్నారు. ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ పురోగతి ఆధారంగా డబ్బులు పడుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు,ఇర్రిగేషన్ సీఈ రమేష్, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా సౌకర్యాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి...)

ఏమైనా అవసరాలు ఉన్నాయా అంటూ స్టేడియం స్థితిగతుల పై ఆరా తీసారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలి ఆత్మవిశ్వాసం, ధైర్యం వంటి లక్షణాలు విద్యార్థులలో అలవాడతాయని అన్నారు.ఉత్తమ ప్రతిభ, ప్రభుత్వం ద్వారా క్రీడల్లో రాణించే క్రీడాకారులకు తప్పక ప్రోత్సహం అందించడం జరుగుతుందని, క్రీడలు మానసిక ఉల్లాసాన్ని ఆనందాన్ని ఇస్తాయని తెలిపారు. క్రీడల వలన గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి కి వెళ్ళవచ్చని సూచించారు.క్రీడలలో ఎంపిక అవడం వలన విద్య, ఉద్యోగ ఉపాధి లో మరింత మెరుగైన అవకాశాలు లభిస్తాయని వివరించారు.యువతకు క్రీడల పట్ల ప్రోత్సాహం ఇచ్చే దిశగా, రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోనే యువతకు అందుబాటులో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేస్తుందని, ఎంతో మంది మట్టిలోని మాణిక్యాలను బయటకు తేవచ్చని ప్రభుత్వం భావిస్తున్నదని అన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం,క్రీడ ల నునిర్వ హించేందుకు లైటింగ్ లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా స రిచూసుకోవాల ని సూచించారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించాలి

## పసుమర్తి చందర్ రావు



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి).** సత్తుపల్లి మండల పట్టణ ఆర్యవైశ్య సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం చెర్రీస్ రెస్టారెంట్ నందు ఏర్పాటుచేసిన ఆర్యవైశ్య రాజకీయ చైతన్య సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు వందనపు సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు పసుమర్తి సీతా చంద్రారావు మాట్లాడుతూ ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలని, త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికలలో ఆర్య వైశ్యులకు సమచిత స్థానం కల్పించాలని,అన్ని రాజకీయ పార్టీలను కలుపుకుంటూ, పార్టీలకతీతంగా ఆర్యవైశ్యులకు అండగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సత్తుపల్లి ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు సోమశెట్టి శ్రీధర్,జిల్లా ప్రధాన కార్యదర్శి వనమా కిరణ్ కుమార్,వర్కింగ్ ప్రెసిడెంట్ గంగిశెట్టి గంగాధర్ జగదీష్ కుమార్,జిల్లా సమన్వయకర్త చారు గుండ్ల లక్ష్మి వెంకట నరసింహారావు,జిల్లా మెంబర్షిప్ ఇంచార్జ్ పసుమర్తి గోపాలరావు, నియోజకవర్గ ఇన్చార్జ్ పసుమర్తి వెంకట రామకృష్ణారావు,మాజీ ఎంపీటీసీ గంగిశెట్టి ప్రసాద్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసుదేవరావు,బిఆర్ఎస్ పట్టణ కార్యదర్శి మల్లూరు అంకమ్మరాజు, మండల కార్యదర్శి పోలిశెట్టి శివకుమార్, పట్టణ కార్యదర్శి వంటిపల్లి ఆదినారాయణ,కోశాధికారి పెనుగొండ రమేష్, కొత్తూరు కోటేశ్వరరావు, గుడిమెట్ల రామకృష్ణ,దోసపాటి ప్రసాద్, చవ్వా సన్నీ,వెంసూరు మండల అధ్యక్షులు నడిపల్లివాసు,కల్లూరు మండల అధ్యక్షులు అనుమోలు శ్రీనివాసరావు, నడిపల్లి సతీష్,సత్తుపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ తల్లి బోనమెత్తిన ఏఎంసి భాగం



**కల్లూరు ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** పట్టణంలో రామ నగర్ కాలనీ నందు కాలని వాసులు శ్రావణ మాసంలో పవిత్రంగా జరుపుకొనే ముత్యాలమ్మ తల్లి పండుగ వేడుకల్లో పాల్గొని ఆచారాల్లో అనుసారంగా కాలనీ మహిళలతో కలిసి తల్లికి మొక్కి బోనమెత్తిన కల్లూరు ఏఎంసి చైర్మన్ శ్రీమతి భాగం నీరజ చౌదరి. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు కుంచాల వీరయ్య, గురవయ్య,తమ్మిశెట్టి దుర్గారావు,తదితరులు.వచ్చిన కల్లూరు పట్టణ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో లక్కినేని కృష్ణ,తక్కెళ్ళ పాటి దుర్గాప్రసాద్,ఏనుగు సత్యంబాబు, మైనార్టీ నాయకులు ఎస్కే ఉస్మాన్, పెద్దబోయిన శ్రీను,తురాబ్ అలీ, రాజబోయిన శ్రీను,పొన్నూరు వెంకటేశ్వరరావు, పసుపులేటి శ్రీను, తోట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ గుడి నిర్మాణానికి శంకుస్థాపన



**కారేపల్లి, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి ఎక్స్ రోడ్ లింగం బంజరలో ఆదివారం గంగమ్మ తల్లి గుడి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఆ గ్రామానికి చెందిన రేళ్ల సత్యనారాయణ ఆలయ నిర్మాణానికి స్థలాన్ని వితరణగా ఇచ్చారు.ప్రముఖ పురోహితుడు గోదావరి ఈశ్వర శాస్త్రి ఆధ్వర్యంలో బంజర తుమ్మలకుంట ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న గంగమ్మ తల్లి గుడి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అంతకు ముందు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ నిర్మాణానికి శిలా ఫలకాన్ని ఆవిష్కరించి భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో గంగమ్మ తల్లి గుడి చైర్మన్ పురం అంజయ్య, కమిటీ సభ్యులు బడుగుల శీను,పురం రామ రాజు,బడుగుల చిన్నలింగయ్య,భాష్యం కృష్ణ,భాష్యం రామారావు,మొగిలిచర్ల రాంబాబు,యాదవకుల సంఘం పెద్దలు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## తీజ్ పండుగను ఘనంగ నిర్వహించిన వరంగల్ క్రాస్ రోడ్ శ్రీ రామ్ నగర్ వాసులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ్ నగర్ వాసులు తీజ్ పండుగ ను ఘనంగ నిర్వహించడం జరిగింది.ఈ పండుగ బంజారా సంస్కృతి,సాంప్రదాయాలు మరియు ఆచార వ్యవహారాలను తెలియజేయుటకు ప్రతి సంవత్సరం శ్రావణ మాసం లో తొమ్మిది రోజులు పెండ్లి కానీ అమ్మాయిల చేత గోధుమలను బుట్టలో నానబెట్టించి మొలక వచ్చేంత వరకు ఉంచి తొమిదవ రోజు చెరువు లో నిమర్జనం చేయడం ఈ పండగ యొక్క ప్రత్యేకత.ఈ తొమ్మిది రోజులు బంజారా సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయుటకు ఆటలు పాటలు బంజారా చరిత్ర ను తెలియజేయడం పాడి పంటలు సంవృద్ధి గా ఉండాలని,వర్షాలు కురవాలని మరియు అందరి ఆరోగ్యాలు బాగుండాలని బంజారా ప్రజలు కోరుకుంటారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్,కమిటీ సభ్యులు మాజీ ఎం పి పి బానోత్.శ్రీనివాస్,జర్పుల.వీరన్న,బి రామారావు,బి.వస్యా,బి.నెహ్రూ,బి రవి,డి.లాలు డి.రాములు,బి.శోభన్, డి.వీరన్న,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా




**కల్లూరు ఆగస్టు 10 ప్రజా జ్యోతి:** కల్లూరు మండలం, కోర్లగూడెం గ్రామ వాస్తవులు గుంజి భూషణం, తిరుపతమ్మల కూతురు అల్లుడు చి : స్వాతి వెడ్స్ శ్రీహర్ష ను వివాహానికి హాజరై నూతన వధూవరున ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ చౌదరి, షేక్ హుస్సేన్, షేక్ తురబ్ ఆలీ, మట్ట రామ కృష్ణ,మరియు కోర్లగూడెం కల్లూరు మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## ఇరిగేషన్ మెయింటినెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ రమణారెడ్డి ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక టి ఎన్ జి ఓ ఎస్ ఇరిగేషన్ మెయింటెనెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బజ్జూరి రమణ రెడ్డి అధ్యక్షతన జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆదివారం మాలేరు డివిజన్ కూసుమంచి,నేల కొండపల్లి,తిరుమలయ్యపాలెం,ఖమ్మం రూరల్ నాలుగు మండలాల సబ్ డివిజన్లకు చెందిన ఇరిగేషన్ ఎంప్లాయిస్ అందరూ హాజరై ఏకగ్రీవంగా నూతన కార్యవర్గ ఎన్నిక చాలా అట్టహాసంగా జరిగినది. నాలుగు సబ్ డివిజన్లకు చెందిన ఉద్యోగస్తులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలపై చర్చించి రాబోవు కాలంలో సమస్యలపై సంఘటితంగా ఐక్యతతో పోరాడుటకు సిద్ధంగా ఉండాలని జిల్లా నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వాసు దేవరాజు ఖమ్మం డివిజన్ అధ్యక్షులు రవీందర్, జిల్లా నాయకులు గోకినపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ నూతన కార్యవర్గం డివిజన్ అధ్యక్షులుగా పి.సైదులు,ఉపాధ్యక్షురాలుగా సంధ్య, ప్రధాన కార్యదర్శిగా పాటి మల్లారెడ్డి ,సహాయకర్యదర్శిగా కె గురుస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా జి కృష్ణ ,పబ్లిసిటీ సెక్రటరీగా ఎండి షంషేర్, ఈసీ బాడీ మెంబర్స్ గా ఉల్లోజు వెంకన్న, పి మురళి మొయినుద్దీన్ ,కే కృష్ణ పాల్గొన్నారు.




## అంతర్జాతీయ సదస్సుకు ఎంపికైన ప్రముఖ న్యాయవాది

- కల్లూరు మండల అంబేద్కర్ నగర్ వాసి ఉబ్బన రామ కృష్ణ.



**కల్లూరు, ఆగష్టు 10 ప్రజా జ్యోతి:** ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ అంతర్జాతీయ సధస్సుకు కల్లూరు పట్టణ అంబేద్కర్ నగర్ కి చెందిన ప్రముఖ న్యాయవాది ఉబ్బన రామ కృష్ణ ఎంపికైన్నారు. ఆగష్టు 16 న వియతానం రాజధాని హనోయ్ లో జరగనున్న సదస్సులో పాల్గొనున్నారు. ఈ రోజున ఖమ్మం లో జరిగిన ఓ కార్యక్రమంలో SBI లైఫ్ ఇన్సూరెన్స్ లో అయన చేసిన సేవలను అధికారులు కొనియాడారు. అంతర్జాతీయ సదస్సుకు కల్లూరు పట్టణవాసి వెళ్లడం ఎంతో అభినందనీయమని పలువురు అభినందించారు. రామకృష్ణ చేస్తున్న సేవలకు, మంచితనానికి దక్కిన అరుదైన గౌరవమని అన్నారు. అనంతరం ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్సు టీఎస్ –3 ఏరియా డి.ఆర్.ఎమ్ కె.శ్రీనివాసరావు, ఖమ్మం డివిజనల్ మేనేజర్ ఏ.సంతోష్ రెడ్డి, టీ.ఎమ్ కె.నర్సింహా రావు, రామకృష్ణను సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్

- ఎస్కే గౌస్ ఉద్దీన్



**కారేపల్లి, ఆగస్టు 9, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలోని పదో వార్డుకు చెందిన కొండూరు సురేష్ రమణ కుమార్తె వివాహం శనివారం సాయంత్రం నిర్వహించారు. ఈ వివాహా కార్యక్రమంలో జిల్లా మైనార్టీ నాయకులు ఎస్కే గౌసిద్దీన్ పాల్గొని వారికి పెళ్లి కానుకగా డ్రెస్సింగ్ టేబుల్ బహుకరించి నూతన జంటను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఫిరోజ్, గడ్డం కోటి, నరేష్,జూపల్లి వెంకన్న పాల్గొన్నారు.

## లీలాకుమారి మృతికి ఎమ్మెల్యే రాగమయి నివాళి



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి)** పట్టణంలోని తుమ్మూరి రామారావు రోడ్ లో గల పత్తిపాటి లీలాకుమారి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినారు. ఆమె మరణ వార్త తెలుసుకున్న సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి,తోపాటు ధైర్యంగా ఉండాలని అభయం ఇచ్చారు. నివాళులు అర్పించిన వారిలో దాసరి చిట్టి, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**తల్లాడ, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ జన్మదిన వేడుకలు నేడు తల్లాడ మండలంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు, యువ నేత అడపా అనిల్ చౌదరి ఆధ్వర్యంలో తల్లాడ మండలంలోని నూతన కల్లు గ్రామం నుండి తల్లాడ వరకు భారీ బైక్ ర్యాలీ ఏర్పాటు చేయనున్నారు. తల్లాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకల్లో భాగంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరుగుతుంది. అనంతరం తల్లాడ వాలీబాల్ కోర్టులో కాంగ్రెస్ నేత రాయల రాము ఆధ్వర్యంలో తల సేమియా బాధితులకు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఆ కార్యక్రమంలో పాల్గొన్నున్నారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు, నోట్బుక్స్, పెన్నులు పంపిణీ చేయనున్నారు. అడపా అనిల్ చౌదరి మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టిన రోజు వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించాలని, యువకులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## రైతు బీమాకు ఆగస్టు 13న ఆఖరి తేదీ

- తల్లాడ వ్యవసాయ అధికారి తాజుద్దీన్



**తల్లాడ, ఆగస్టు 10 (ప్రజా జ్యోతి ):** ఈనెల 13వ తేదీన రైతు బీమా దరఖాస్తుకు చివరి తేదీ అని, మండలంలో రైతులు తప్పనిసరిగా బీమా చేయించుకోవాలని తల్లాడ మండల వ్యవసాయ అధికారి ఎండి తాజుద్దీన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ కొత్త పట్టాదారు రైతులకు జూన్ 5 వరకు పట్టా పాస్ బుక్కు వచ్చిన వారికి ఇంతవరకు రైతు బీమా చేసుకొని రైతులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, రైతు ఆధార్ కార్డు జిరాక్స్, నామిని ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకురావాలని సూచించారు. ఆగస్టు 14, 1966 నుండి ఆగస్టు 14, 2007 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే ఈ రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు. మండలంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## రైతు భీమాకి దరఖాస్తు చేసుకోండి

- మండల వ్యవసాయ అధికారి పసునూరి వినయ్ కుమార్



**బోనకల్, ఆగస్టు 10, (ప్రజాజ్యోతి):** మండల పరిధిలో జూన్ 5,2025 లోపు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు పొందిన రైతులు,రైతు భీమా నమోదు చేసుకోవాలని ఏవో వినయ్ కుమార్ ఆదివారం తెలిపారు.18 నుంచి 59సంవత్సరాల వయస్సు గల రైతులు,14 ఆగస్టు 1996 నుండి 14ఆగస్టు 2007మధ్య జన్మించినవారు రైతు భీమా నమోదుకు అర్హులని తెలిపారు,రైతు భీమా దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్ట్ 13 వరకు అర్హులైన రైతులు భీమా దరఖాస్తును ,వ్యవసాయశాఖ కార్యాలయంలో గాని, గ్రామాల వారీగా ఏఈఓలకు గాని పట్టా పాస్ పుస్తకం,ఆధార్‌కార్డు జిరాక్సు, నామిని ఆధార్‌కార్డు జిరాక్సులు ఇవ్వాలన్నారు.

# ఘనంగా ముత్యాలమ్మ పండగ వేడుక

- బోనమెత్తిన తిరుమలాయపాలెం మండలం ఆడపడుచులు.
- అమ్మవారికి నైవేద్యం సమర్పించిన భక్తులు
- సిరిసంపదలతో తుల తూగాలని వేడుకోలు
- అంగరంగ వైభవంగా బోనాల పండుగ సంబరాలు





**తిరుమలాయపాలెం, ఆగస్టు 10, ప్రజా జ్యోతి :** ఆడపడుచుల బోనాలతో తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాలు పిండిప్రోలు, రాజారం, బంధం పల్లి, అన్ని గ్రామాలు మురిసిపోయిన సంఘటన మండల వ్యాప్తంగా నెలకొంది ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక సంబరం వెల్లివిరిసింది. ముత్యాలమ్మ తల్లికి బోనం సమర్పించి భక్తజనం తరించిపోయారు. బోనం సమర్పించిన తమను చల్లగా చూడాలని, ఎలాంటి మహమ్మారి తమకు తగలకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో ముత్యాలమ్మ తల్లి పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ తల్లి గుడి దగ్గర తెలంగాణ సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా మహిళలు సాంప్రదాయ దుస్తులు ధరించి తమ ఇండ్లలో నుంచి బోనాలను ఎత్తుకుని సంతోషంగా అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా చిన్నారులు సైతం బోనాలు ఎత్తుకుని ఆకర్షణగా నిలిచారు. ఈ కార్యక్రమం లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, పిండిప్రోలు పంచాయతీ కార్యదర్శి టి రాము, గ్రామ పెద్దలు చల్లా వెంకటేశ్వర్లు, కమ్మ కోమటి నాగేశ్వరరావు, చామకూరి శ్రీనివాస్, చామకూరి రాజు, పదముత్తు సంజీవ రావు, గోపోజి పిచ్చయ్య, మెట్టు శ్రీను, పప్పుల ప్రసాద్ ఎలక్ట్రిషన్, కందుల నరేష్, తిరుమలాయపాలెం గ్రామం లో కొమ్ము బాబు, చిర్ర చిరంజీవి, కొమ్ము కోరివీర, కొమ్ము వెంకన్న, నెలమర్రి రాము, నెలమర్రి రాములు, చుంచు వెంకటేశ్వర్లు, చీమ రామకృష్ణ, కొమ్ము రవి, సోమపొంగు రాము, చీమ ఉమ. దమ్మాయిగూడెం లో నెల్లూరి వారి ఆధ్వర్యంలో లో ఆలస్యం నాగేశ్వరరావు,కూసు అప్పారావు ఉన్నం రాజశేఖర్, పున్నాం నరేష్, సోమనపల్లి వెంకటేశ్వర్లు, ఆలేటి మధు, పల్లి సురేష్, ఉండేటి గురుస్వామి, గోపాల్, దమ్మేళ్ల నవీన్, పల్లి సుజన్, పాల్గొన్నారు.

## ఘనంగా ముత్యాలమ్మ తల్లి జాతర



**బోనకల్,ఆగస్టు10,(ప్రజాజ్యోతి):** మండలం ఆళ్లపాడు గ్రామంలోని ముత్యాలమ్మ తల్లి జాతరను గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు,గ్రామాన్ని పాడి పంటలను సుభిక్షంగా కాపాడాలని కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తోటకూర వెంకటేశ్వరరావు,పారా వెంకట మోహన్ రావు,కందుల పాపారావు,మల్లాది లింగయ్య మరీదు వీరబాబు,మరీదు బరకయ్య,బుంగ ఆంజనేయులు,మరీదు తిరపయ్య,దొంతబోయిన వెంకట్రావు తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు : ఏ ఎం సి దోమా



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సోమవారం ఆమె పుట్టినరోజు సందర్భంగా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో మమేకంగా ఉండే శాసన సభ్యురాలు, ప్రజల కష్టాలను తెలుసుకొని వారికి అందుబాటులో ఉంటూ, నిత్యం భర్త ఒకవైపు భార్య ఇంకో వైపు నియోజకవర్గంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకుంటున్న ఆమెకు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో చేసుకుని, ప్రజలకు మరెన్నో సేవల అందించాలని వేడుకొన్నారు.

## కార్తికేయ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి):** పట్టణంలోని హనుమాన్ నగర్ లో గల కార్తికేయ ఫిల్లింగ్ స్టేషన్ ను సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ ఒక వ్యాపారం పెట్టడం వలన ఎంతో మందికి పరోక్షంగా ఉపాధి కలుగుతుందని, నాణ్యమైన పెట్రోల్ ,డీజిల్ లను ప్రజలకు అందించి మంచి పేరు తెచ్చుకోవాలని అన్నారు. నూతన ఫిలింగ్ స్టేషన్ పెట్టిన గుండు ఉమామహేశ్వరరావు, వనమా గాంధీ, పసుమర్తి శ్రీనివాసరావు ,గుండు శశాంక్,గుమ్మా పుల్లారావు, వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనందబాబు,గాదె చెన్నారావు,కమల్ పాషా,గొర్రె మారి రామ్మోహన్ రెడ్డి, మట్టా చెన్నారావు ,మానుకోట ప్రసాద్, గఫార్ కాంగ్రెస్ నాయకులు,అభిమానులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలు పట్టివేత

- సత్తుపల్లి పి ఎస్ లో నలుగురు వ్యక్తులపై కేసు నమోదు.



**సత్తుపల్లి ఆగస్టు10(ప్రజా జ్యోతి):** అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు లారీలను పట్టుకున్న సంఘటన సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో ఆదివారం తెల్లవారుజా మున చోటుచేసుకుంది. సత్తుపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, సత్తుపల్లి మండలం పరిధిలోని గంగారం గ్రామానికి ఏపీ నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ ఐ పి ప్రదీప్ దాడులు నిర్వహించి ఎటువంటి అనుమతులు లేకుండా,ఏపీ నుంచి తెలంగాణకు అక్రమంగా ఇసుక తరలిస్తున్న 2 లారీలను పట్టుకొని సత్తుపల్లి పోలీస్ స్టేషన్ కు తరలించి,నలుగురు వ్యక్తుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ గూటికి

- భట్టి విక్రమార్క సతీమణి నందిని విక్రమార్క సమక్షంలో చేరిక



**బోనకల్,ఆగస్టు 10,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి గ్రామ బీఆర్ఎస్ కు రోజు రోజుకు కోలుకోలేని విధంగా దెబ్బ మీద దెబ్బ తగులుతుంది, ఇప్పటికే ఆ పార్టీ నుంచి పలువురు ముఖ్య నాయకులు హస్తం గూటికి చేరుకోగా తాజాగా మరి కొంతమంది బీఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు, శనివారం సాయంత్రం ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి సమక్షంలో మధిర క్యాంపు కార్యాలయంలో నూతనంగా పార్టీలోకి చేరిన వారికి కండు వా కప్పి సాదరంగా ఆహ్వానించారు,చేరిన వారిలో మదుపల్లి గోపి,మదుపల్లి సాయి,గుజ్జర్లపూడి లాజర్,జెర్రిపోతుల ఆదాం,తేరాల నాగరాజు ఉన్నారు,ఈ కార్యక్రమంలో బ్రాహ్మణపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పెద్దప్రోలు సైదులు, ఉపాధ్యక్షులు తాటికొండ ఇశ్రాయేలు,సొసైటీ వైస్ ప్రెసిడెంట్ గంగసాని రాఘవరావు, సొసైటీ డైరెక్టర్ తాటికొండ అచ్చయ్య,మాజీ సర్పంచ్ దామాల బాబు, గాదె నరోత్తమ రెడ్డి, ఈది అనిల్ కుమార్ నెహ్రూ, పెద్దప్రోలు మస్తాన్,వంగల వెంకటేశ్వర్లు,గుజ్జర్లపూడి వినయ్, కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.